

2 లో

## ఒంగోలు లో నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 30 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 207

# మార్కాపురం డబల్ రోడ్డు కోసం అనుమతులు పంపాలని ఆర్ అండ్ బి కి సిఫారసు చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

- పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చిన కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్
- చెరువులలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ చెరువు కట్టలు తెగే దుస్థితి ని సభ దృష్టికి తీసుకువచ్చిన తాడి వారి పల్లి సర్పంచ్ జాన్ రత్నం



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 29): మండల కేంద్రమైన తర్లుపాడు లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో నరసింహులు పర్యవేక్షణలో గురువారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మొదటిగా ఎంఈఓ 2 అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ తర్లుపాడు లో మండలంలో మొత్తం 52 పాఠశాలలు ఉన్నాయని అందులో విద్యార్థులు 5,280 మంది విద్యార్థులకు ఉన్నారని వాళ్ళందరికీ పుస్తకాలు యూనిఫామ్ అందజేయడం జరిగిందని తెలిపారు. మనబడి మన భవిష్యత్ లో భాగంగా పాఠశాల అభివృద్ధి కొరకు నాలుగు కోట్ల 92 లక్షలు నిధులు వచ్చాయని అందులో కొంతమేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఏపీఎం దుగ్గెం పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలో మహిళా సంఘాలు 832 ఉన్నాయని మహిళా సంఘాలు మహిళ అభివృద్ధి కోసం చిన్న చిన్న పరిశ్రమలు ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాలు 0 వడ్డీ రుణాలు ముద్ర రుణాలు వంటివి అందజేయడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్ ఏఈ నిర్మల్ బాబు మాట్లాడుతూ మండలంలో 918 తెలిపారు.ఏపీవో కొండయ్య మాట్లాడుతూ మండలంలో 8965 జాబ్ కార్డులు ఉన్నాయని అందులో 778 జాబ్ కార్డులు వర్క్ జరుగుతుందన్నారు. నీటి కుంటలు ఇంకుడు గుంతలు సబ్సిడీ షెడ్లు వంటివి ఏర్పాటు కోసం ఎవరైనా అప్లై చేసుకుంటే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఓ పి ఆర్ డి బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయితీలలో పారిశుధ్యం పై ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి శ్రద్ధ వహించాలని అంతేకాకుండా ప్రతి పంచాయతీలో ఉన్న వాటర్ ట్యాంకులను కనీసం 20 రోజులలో ఒక్కసారైనా గానీ శుభ్రంగా బ్లీచింగ్తో కడిగి శుభ్రం చేసి నీటి ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైనా పంట నమోదు చేసుకోని వారు ఉంటే త్వరగా ఈ క్రాఫ్ట్ చేయించుకోవాలని ఎవరైతే ఈ క్రాప్ చేయించు కుంటారో రాబోయే రోజుల్లో వచ్చే పథకాలకి అర్హులవుతారని ఈ అవకాశం సెప్టెంబర్ 15 వరకు మాత్రమే ఉందని తెలిపారు. అంతేకాకుండా మండలంలో 37% వర్షపాతం నమోదయిందని 2 లో

## నిధుల దుర్వినియోగం చేస్తానంటూ తప్పుడు ప్రచారం



- ఇన్చార్జి సర్పంచ్ మట్టం

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 29): గ్రామ నిధులను దుర్వినియోగం చేస్తానంటూ గ్రామానికి చెందిన ఒకరిద్దరు తనపై తప్పుగా ఫిర్యాదు చేయడం పట్ల మండలంలోని కె.కొత్తపల్లి సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాను సభ్యులందరి ఆమోదం తోనే ఇన్చార్జి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించా అని తెలిపారు. ఆయన గురువారం అగ్ని ప్రతినిధి తో మాట్లాడుతూ తనకు ప్రజల సొమ్ము తినాలనే ఆలోచన ఏమాత్రం లేదని, అవసరమైతే తన స్వంత డబ్బులతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని ప్రకటించారు.గతంలో నా సతీమణి మట్టం రమాదేవి సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఇప్పుడు ఒకరిద్దరు తనపై కక్షపూరితంగా ఎంపీడీవో కు ఫిర్యాదు చేయడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

## శ్రీశైల భ్రమరాంబ మినీ థియేటర్ ప్రారంభించిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల(ఆగస్టు 29): మండలంలోని శ్రీశైలం వెళ్లే రహదారిలో శ్రీశైల భ్రమరాంబ మినీ థియేటర్ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పలువురు టీడీపీ నాయకులు ప్రారంభించారు. మేడికొండ భవాని కనకయ్య చౌదరి ఆధ్వర్యంలో ఈ థియేటర్ నిర్మించారు. ప్రారంభోత్సవం కు వచ్చిన 2 లో

## ఒంగోలు లో నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 29): నోబెల్ బహుమతి గ్రహీత,హా బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి గురువారం ప్రకాశం జిల్లా ఒంగోలు వచ్చారు. కైలాష్ కు కలెక్టరేట్ లో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన సత్యార్థి. బాలల హక్కులపై జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వర్క్ షాపు నకు ముఖ్య అతిథిగా కైలాష్ సత్యార్థి హాజరయ్యారు.

## మార్కాపురం డబల్ రోడ్డు కోసం అనుమతులు పంపాలని ఆర్ అండ్ బి కి సిఫారస్సు చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

మొదటి పేజి తరువాయి

అందువల్ల ఖరీఫ్ సీజన్లో పంట అక్కడక్కడ మాత్రమే వేసారని తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డు ఏఈ మాట్లాడుతూ తర్లుపాడు, మార్కాపురం సింగిల్ రోడ్డు కు క్లియరెన్స్ అయిందని తెలిపారు. కానీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి డబల్ రోడ్డు వేయాలని సూచించడంతో ఆ సింగల్ రోడ్డు నిర్మాణ పనులు ఆపేశామని తెలిపారు. కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్దమస్తాన్ ఆ పంచాయతీలో గల రోడ్లలో మార్కాపురం వెళ్లే రోడ్డులో జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం లో జడ్పీటీసి వెన్నా ఇందిరా,ఏవో బుర్రి వెంకటేశ్వర్లు, మిర్జపేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతీ రమేష్ రెడ్డి, తర్లుపాడు సర్పంచ్ పల్లెపోగు వరాలు, సీతనాగుల వరం సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు, జగన్నాధపురం సర్పంచ్ వెంకటరెడ్డి, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, మండల అధికారులు డాక్టర్ నందన, డాక్టర్ హరీష్, సూపర్ వైజర్ కృష్ణవేణి,విద్యుత్ ఏఈ హనుమానాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగరాజు,పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబ మినీ థియేటర్ ప్రారంభించిన టీడీపీ నాయకులు

మొదటి పేజి తరువాయి

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులకు శాలువలతో, పూలమాలతో ఘనస్వాతం పలికి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, మేడికొండ భవాని కనకయ్య చౌదరి, మండల టిడిపి కన్వీనర్ యేర్వ మల్లికార్జున్ రెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, మాజీ సర్పంచ్ వెచ్చ హర గోపాల్, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, మండల జనసేన కన్వీనర్ కేతి వెంకట మురళి, నాగేళ్ల రమేష్, టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ కు ప్రతిష్టాత్మక పురష్కారం




అగ్ని న్యూస్,విజయవాడ(ఆగస్టు 29) : గత నాలుగేళ్లుగా పేదప్రజల బాగుకోసం, వారి ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ కు ప్రతిష్టాత్మక పురష్కారం లభించింది. టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ క్యాటగిరిలో అవార్డు లభించింది.. బుధవారం విజయవాడ లోని నోవాటెల్ లో అవార్డు ప్రధానోత్సవం జరిగింది. ఏపీ మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి గారు అవార్డును అందుకున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.. ట్రస్ట్ సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించినందుకు టైమ్స్ గ్రూప్ నకు ధన్యవాదాలు తెలిపారు. తమ అమ్మగారి తదనంతరం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా పల్లెల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఈ ట్రస్ట్ ద్వారా నాలుగు రాష్ట్రాల్లో ఉచితంగా హ్యాండ్ శానిటైజర్ తోపాటు ఎన్ 95 మాస్కులను అందించిందన్నారు. ఆరోజుల్లో కరోనా మహమ్మారి ప్రబలకుండా హ్యాండ్ శానిటైజర్, మాస్కులు ఎంతగా ఉపయోగపడ్డాయి మనం చూశాం.. అటువంటి సందర్భాల్లో చేతులను శుభ్రం చేసుకోవడానికి శానిటైజర్, ముఖ రక్షణకు మాస్కులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వీటిని ఉచితంగా అందించిందని తెలిపారు ఏలూరి. ఈ ట్రస్టు గ్రామీణ ప్రాంతాలు, కొండలోయల్లో నివసించే పేదప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించామని చెప్పుకొచ్చారు.. పలు దఫాలుగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా పరీక్షలు చేసి మందులను కూడా అందించామని.. ఇందుకోసం పలు బహుళ సంస్థల సహకారం కూడా తీసుకున్నామని తెలిపారు. కాలినడకన శ్రీశైలం వెళ్లే యాత్రికులకు భోజన ఏర్పాట్ల తోపాటు జ్వరం, మరియు ఒళ్ళు నొప్పులను తట్టుకునేందుకు అవసరమైన మందులను ట్రస్ట్ అందించిందన్నారు. ఇవే కాకా ప్రతిభ ఉండి ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లించడం, పేద మహిళా గర్భిణులకు వైద్య ఖర్చులు ట్రస్ట్ ద్వారా అందించామన్నారు. ఇదిలావుంటే విద్యా, వైద్య రంగాల్లో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ అందించిన అపారమైన సేవలకు గాను టైమ్స్ బిజినెస్ అవార్డు లభించినట్టు తెలుస్తోంది.

## ఎస్పీ దామోదర్ ని కలిసిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె



అగ్ని న్యూస్, ఒంగోలు: ఎస్పీ కార్యాలయం లో ఎస్పీ దామోదర్ ని, ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎపిఐఐసి చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.ఆయనతో పాటు పలువురు నాయకులు ఎస్పీ ని కలిసిన వారిలో ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## కన్నుల పండువగా మల్లన్న స్వామి స్వర్ణ రథోత్సవం



అగ్ని న్యూస్, శ్రీశైలం (ఆగస్టు 29) : శ్రీశైల మహా క్షేత్రంలో నేడు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ మాడవీధుల్లో స్వామి, అమ్మవార్లకు స్వర్ణ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి, స్వర్ణ రథము దాత అయిన కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతులు, ఈఓ పెద్దిరాజు,అధికారులు,వేదపండితులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అర్బన్ సిఐ... నగర పంచాయతీ కమీషనర్లను కలిసిన జర్నలిస్టులు

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 29): జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గిద్దలూరు అర్బన్ సి ఐ కే.సురేష్ ను, గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ డి.వెంకట దాసును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో అర్బన్ సి ఐ కే. సురేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యంగా సైబర్ క్రైం ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి ఓ టి పిలు అడిగితే చెప్పకూడదని తెలిపారు. నగర పంచాయతీ కమీషనర్ వెంకట దాసు జర్నలిస్టులతో మాట్లాడుతూ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా కలవవచ్చని అలాగే సమస్యల పరిష్కారానికి కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు ఐ.జగన్నాథ్ రెడ్డి టి వి 5 గౌరవ అధ్యక్షులు నాయాబ్ రసూల్ ఆంధ్ర ప్రభ,వైస్ ప్రెసిడెంట్లు రాజ్ న్యూస్ సుధీర్, 99 టీవీ శివ కోటేశ్వరరావు, షణ్ముఖ వెలుగు మురళి, సాక్షి జనార్దన్ రెడ్డి, సెక్రటరీ ఐ న్యూస్ మున్నా, విశాలాంధ్ర అంకన్న సాక్షి కుమార్, ట్రెజరీ వేములపాటి శేఖర్, ప్రజాశక్తి గిరి మరియు సిరిపిరెడ్డి గంగాధర్ రెడ్డి, గుర్రం బాబురావు, ఏఎం న్యూస్ ఖాసిం 6టీవీ ఆచారి, సూర్య రిపోర్టర్ నెమలిగుండం, 1 టివి అశోక్, యల్ల సాయి ప్రజాశక్తి మూర్తి, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,తర్లుపాడు(ఆగస్టు 29):మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు బాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి తెలుగు భాషా గొప్పతనం ప్రావీణ్యం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షేక్ షకూర్, విద్యార్థులు పాల్గొన్నారు .

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు29):మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్జలకొండ పశు వైద్యశాల వైద్యాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పశువులకు వచ్చే గాలికుంటు , బ్రోసిల్లో సిస్ ఈ రెండు జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలపై,పశువులకి టీకాలు ఏ విధంగా వాడాలి, పశువుల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. పశువులకి త్రాగునీరు, మేత విషయాలలో జాగ్రత్తలు పాటించాలని ఇటీవల కాలంలో దరిమడుగు గ్రామంలో పశువుల మరణాలు ఎక్కువగా సంభవించాయని వాటి మేత గురించి యాజమాన్యం రెస్టారెంట్లలో వ్యర్థ పదార్థాలను తీసుకొని వచ్చి వాటికి త్రాగునీరులో తాపడం వలన అరుగుదల ఇబ్బంది ఉంటుందని గ్యాస్ట్రిక్ సమస్యలతో గేదెలు మరణించే అవకాశాలు ఉన్నాయని రెస్టారెంట్లు వ్యర్థ పదార్థాలు వాడటం వలన పశువులు అనారోగ్యానికి గురవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, నల్లారెడ్డి బ్రదర్స్,గుమ్మ బ్రదర్స్, మల్లికార్జున్ రెడ్డి ,రాముడు,ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి. అనిత, రైతు సేవ సంఘంలోని యానిమల్ హస్బెండరి అసిస్టెంట్ వి.అనిల్ నాయక్ లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth







# పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్ లకు ఘన సన్మానం

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు29): మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం ఎంపీపీ స్కూల్ జనరల్ పాఠశాలలో నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ లకు ప్రధానోపాధ్యాయులు కె ఎర్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం తోనే పాఠశాల అభివృద్ధి అని,ఇప్పటివరకు చైర్మన్ గా చేసిన గుమ్మా గంగరాజు పాఠశాల అభివృద్ధికి మంచిగా సహకరించాలని నూతనంగా ఎన్నికైన దూదేకుల సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉండాలని అందరు కలిసి చేస్తేనే అభివృద్ధి అవుతుందని పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పాఠశాల చైర్మన్ సిద్దయ్య మాట్లాడుతూ మంచినీటి సరఫరా కొరత లేకుండా విద్యార్థులకు నా సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని పాఠశాల అభివృద్ధికి నా వంతు ఎల్లప్పుడు సహకరిస్తానని తెలిపారు. మాజీ చైర్మన్ గుమ్మ గంగరాజు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సాధించి నవోదయ కోచింగ్ ఇవ్వాలని పేద విద్యార్థులకు తన వంతు సహకారం నవోదయ కోచింగ్ మెటీరియల్ ఏర్పాటు చేస్తానని అని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సిద్దయ్యని మాజీ చైర్మన్ గుమ్మ గంగరాజును ఘనంగా పాఠశాల సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్పర్శపై బాల బాలికలకు అవగాహనా కార్యక్రమం

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు29):మండలంలోని వెళ్లుపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కమ్యూనిటీ వైద్య అధికారి శివి బాయ్ చిన్న పిల్లలకు చెడు స్పర్శ, మంచి స్పర్శల గురించి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ వైద్య అధికారి శివి బాయ్ మాట్లాడుతూ అభం శుభం తెలియని బాల బాలికల పై అఘాయిత్యాలు పెరుగుతున్న కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చిన్న పిల్లలకు తమ బంధువులు కానీ, అపరిచిత వ్యక్తులు కానీ తమను ఎక్కడ తాకితే మంచిది, ఎక్కడ తాకితే చెడ్డది అనే విషయంపై చిత్ర పఠాల ద్వారా అవగాహన కలిగించామన్నారు. ఈ కార్యక్రమంలో వెళ్లుపల్లె ఆశా వర్కర్ సాలమ్మ, బాల బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.




# పండుగ వాతావరణంలో క్రీడా, తెలుగు భాషోత్సవాలు

**- యం ఈ ఓ పి ఆంజనేయులు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 29): మండలంలోని అన్ని పాఠశాలల్లో తెలుగుభాషా, క్రీడా దినోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు యంఇఓ పి. ఆంజనేయులు తెలిపారు.వీరభద్రా పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మంత్రూనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం జరుపు కోటానికి ప్రధాన కారకులైన గిడుగు వెంకటరామమూర్తి సేవలను కొనియాడారు. ముందుగా గిడుగు వెంకట రామ మూర్తి,ధ్యాన్ చంద్ చిత్ర పటాలకి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ సంస్కృతం, గ్రాంధిక భాష బాగా అమలులో వుండి పుస్తకాలలో కూడా కఠిన పదజాలంతో చదువరులకు ,సామాన్యులకు కూడా చదువటానికి అవకాశం వుండాలనీ వ్యవహార భాషోద్యమం చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు.సాహిత్యంలో ఎన్నో ప్రయోగాలు చేసి ఆరోజుల్లో ఆయన ప్రాంతానికి దగ్గర్లో వుండే అడవులలోని సవర తెగల భాషోన్నతికి,వారి అభ్యుదయానికి ఆయన చేసిన కృషి మరువ లేనిదన్నారు. గిరిజనుల కొరకు ఆయన సవర భాష నేర్చుకుని సవర భాషలో పుస్తకాలు రాసి , వారి కొరకు సొంత ఖర్చులతో పాఠశాలలు నిర్వహించిన ఆదర్శ వ్యక్తి అనీ ప్రతీ నిత్యం మనం తెలుగు పాఠాల వరకే పరిమితం కాకుండా వ్యవహారికంలో కూడా తెలుగు ఉపయోగించాలన్నారు.నేటి కాలంలో ఎక్కువగా ఆంగ్లం పై మక్కువతో తెలుగు వాడకం తగ్గినదనీ , మన మాతృభాష ను గౌరవించటం తో పాటు తల్లి లాంటి తెలుగు భాషపై చిన్నచూపు వుండ కూడదన్నారు. అందరం స్వచ్ఛందంగా వీలున్నంత వరకు ఇప్పటినుంచి తెలుగులోనే మాట్లాడుదాం అని తెలియచేశారు. తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి లు విద్యార్థులను చక్కగా తర్ఫీదు చేశారనీ , నాటకీకరణంగా విద్యార్థులచే ప్రదర్శిపంప చేశారనీ అభినందించారు. యం ఇ ఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవం అంటే ఈ ఒక్క రోజు కార్యక్రమం చేయటమని కాకుండా ప్రతీరోజూ ఎక్కువగా తెలుగులో మాట్లాడటం , తప్పులు లేకుండా మాట్లాడగలగటం, రాయగలగటం నేర్చుకోవాలని , ఉపాధ్యాయులు ఆవిధంగా విద్యార్థులను తర్ఫీదు చేయాలనీ పిలుపునిచ్చారు.శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యయులు మంత్రు నాయక్ విద్యార్థులు తెలుగు భాష పై పట్టు పెంచుకోవాలని మాతృభాషలో ప్రావీణ్యం వుంటే ఎన్ని భాషలైనా నేర్చుకోగలుగుతారన్నారు.అనంతరం తెలుగు ఉపాధ్యాయులు శ్రీదేవి,నాగేశ్వరరావు నాయక్ లను పూలదండ శాలువాతో సన్మానించారు.అలాగే క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఆటల పోటీలలో గెలిచిన విజేతలకు యం ఇ ఓ లు బహుమతులు ప్రధానం చేసి క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్రగొండపాలెం లో హెచ్ యం పిచ్చిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు, రిటైర్డ్ లెక్చరర్ దేవులపల్లి విశ్వనాథం తో కలసి హాజరై ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మాతృభాషపై మమకారం పెంచుకోవాలని, మాతృభాషలో పరిజ్ఞానం లేక పోతే ఏ భాషలో రాణించలేరన్నారు.కవి విశ్వనాథం మాట్లాడుతూ మాతృభాష అంటే పుట్టుకతో వచ్చే భాష అనీ , మాతృభాష ను విస్మరిస్తే మనల్ని మనం అవహేళన చేసుకున్నట్లే నన్నారు.గతంలో భాషోద్యమాలు చాలా జరిగాయనీ ,భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలిరాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్ర మనీ , తెలుగులో ఎంతోమంది కవులు శతకాల రూపాలలో నీతిని బోధించే పద్యాలు చెప్పారనీ , విద్యార్థి దశనుంచే పిల్లలకు నేర్పించాలని పిలుపు నిచ్చారు. విశ్వనాథం స్వయంగా రచించిన పుస్తకములు 10 వ తరగతి వారికి అందజేశారు.తెలుగు కవి విశ్వనాథంని, తెలుగు ఉపాధ్యాయులు బాలు నాయక్, మురళీ, ఠాగూర్ నాయక్, పి ఈ టీ సుమా కిరణ్, యం ఈ ఓ పాటశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. జడ్ పి హెచ్ ఎస్ వై పాలెం, జడ్ పి హెచ్ ఎస్ వీర భద్రాపురం పాఠశాలలో సుమారు 100 మంది తెలుగు కవుల చిత్రపట ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో యం ఇ ఓ లతో పాటు ప్రధానోపాధ్యాయులు మంత్రునాయక్ , శ్రీ పిచ్చారావు,తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి, మురళీ, ఠాగూర్ నాయక్, బాలూ నాయక్ , వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమకిరణ్, సి ఆర్ యం టీ జి వి యల్ యస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిడుగు జాతీయ సేవ పురస్కారం అందుకున్న సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య



రంతరం కృషి చేస్తున్న మండలానికి చెందిన స్థానిక కవి,రచయిత గొట్టిముక్కుల నాసరయ్యకు గిడుగు రామమూర్తి జాతీయ సేవ పురస్కారం 2024 అందజేశామని నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ తెలిపారు.గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షురాలు కాంతి కృష్ణ (గిడుగు మనువరాలు) గౌరవ అతిథి కంఠంనేని రవి శంకర్ వ్యవస్థాపకులు తెలుగు వన్, నిర్మాత, రాజధాని ఫైల్స్, విశిష్ట అతిథి డా. జెల్ది విద్యాధర్, ఐ. ఆర్. ఎస్ తదితరుల చేతుల మీదగా పురస్కారం అందజేశారు.

# చెట్ల పెంపకం తో పంటల దిగుబడి వస్తుంది

**- తోఫీ స్టేట్ కో ఆర్డినేటర్ ప్రతాప్ నాయక్**




అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 29): రైతులు పంట పొలాల్లో చెట్లను పెంచడం ద్వారా పంటల దిగుబడి పెంచుకోవచ్చని తోఫీ స్టేట్ కో ఆర్డినేటర్ ప్రతాప్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని దరిమడుగు గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. పంట పొలాల్లో పండ్ల చెట్టు, ఎర్రచందనం వంటి చెట్లను పెంచడం ద్వారా, భూమి లో ఉష్ణోగ్రత లను తగ్గించవచ్చు అని అన్నారు. దీంతో పంటలు బాగా పండుతాయి అని అన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హెచ్. ఐ.వి నియంత్రణ పై అవగాహన సదస్సు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 29):పట్టణంలోని ఎ. బి .యం పాలెం వద్ద హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ప్రాజెక్టు మేనేజర్ కటికల. విజయ కుమారి ఆధ్వర్యంలో హెచ్. ఐ .వి నియంత్రణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో హెచ్. ఐ. వి అనగాఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది .ఎలా వ్యాప్తి చెందదు. హెచ్. ఐ .వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి అంటించుకునే వ్యాధి ఈ వ్యాధి కి చికిత్స లేదు .నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో వివరించారు.క్షయవ్యాధి , సుఖ వ్యాధుల గురించి అవగాహన కల్పించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ .ఓ. సి సిబ్బంది ప్రసన్న, భవాని, రిబ్కా పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పై దృష్టి సారించిన ట్రైనీ ఎస్సై



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 29) : పట్టణంలోని ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ పై శిక్షణ ఎస్ఐ రాజమోహన్ దృష్టి సారించారు. గురువారం సిబ్బంది తో కలిసి ఆయన ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్న వాహనదారులకు, జరిమానాలు విధించారు. ట్రాఫిక్ చర్యల్లో భాగంగా ప్రధాన రోడ్డులో కార్లను, బైకులను, ఆటోలను, పార్కింగ్ చేసి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలకు ఎస్ఐ జరిమానాలు విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# బోయలకుంట్ల గోశాల ను సందర్శించిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,నంద్యాల (ఆగస్టు29): నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని బోయలకుంట్ల దగ్గర ఉన్న గోశాలను బిజెపి నాయకులు సందర్శించి గోవులకు అందుతున్న దాణా,పోషణ గురించి తెలుసుకొన్నారు. త్వరలో గిద్దలూరు ప్రాంతం లో అదే విధంగా ఏర్పాటు చేయాలని సంకల్పముతో గోశాలను సందర్శించామని, ఈ ఏర్పాటు తో గిద్దలూరు ప్రాంత ప్రజలకు గోసేవ చేసే అవకాశం కల్పించాలని ఈ కార్యక్రమములో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,షఫీ పాల్గొన్నారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల (ఆగస్టు 29):స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్ చంద్ జయంతి) ను గురువారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సావిత్రిమాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి, గిడుగు వెంకట రామమూర్తిగురించి పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు జ్యోతి ని సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులు తెలుగు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె . విజయబాబు ఎన్ .జయసింహ జి .రమేష్, డాక్టర్ శ్రీనివాసచార్యులు,డాక్టర్ ఓ . నాగరాజు ఎస్ కె అక్రమ్, అతిథి ఆధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అవిశ్రాంత అధికారి... ఎంపీడీవో రాజు కుమార్





అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 29):పై అధికారి నిజాయితీగా ఉంటే క్రింది స్థాయి ఉద్యోగులు ఎంతో బాధ్యత యుతంగా విధులు నిర్వహిస్తారు. ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటారు. అటువంటి వారిలో ఒకరు పెద్దారవీడు ఎంపీడీవో రాజకుమార్. అవిశ్రాంతంగా పనిచేస్తూ అందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ఆయనకు ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో స్పందిస్తారు.. తక్షణం సంబంధిత పంచాయతీ సెక్రెటరీ ఫోన్ చేసి ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు వదిలి పెట్టరు. అంత నిబద్ధత కలిగిన వ్యక్తి రాజు కుమార్. మండలంలో తక్కువ కాలం పని చేసిన ఆయన తన పని తీరుతో ప్రజా ప్రతినిధులు, ప్రజల మన్ననలు పొందారు.ఏ పని మీద కార్యాలయానికి వెళ్లిన ఆప్యాయంగా పలకరిస్తారు. కూర్చోబెట్టి ఓపిగ్గా సమస్యను వింటారు.. నిర్లక్ష్యాన్ని మాత్రం సహించరు.. పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం అంటే ఆయనకు అస్సలు నచ్చదు.సమయాన్ని వృధా చేసే తత్వం ఆయనది కాదు.. ఎప్పుడు చిరునవ్వుతో ప్రశాంతంగా కనిపిస్తారు. ప్రజలతో మమేకం అవడానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని,పరిష్కారం కాని సమస్య అంటూ ఏది ఉండదని ఆయన చెప్తుంటారు.పార్టీలతో సంబంధం లేకుండా అధికారంలో ఏ పార్టీ ఉన్న సమస్య తీవ్రత బట్టి పరిష్కార మార్గం చూపిస్తారు.రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల్ని ఎంపీడీవో ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది చేత పంపిణీ చేశారు. అటువంటి పంపిణీ కార్యక్రమంలో అన్ని మండలలు కన్నా పెద్దారవీడు మండలాన్ని ముందు ఉంచడంలో ఆయనది పాత్ర కీలకం.సమస్య తన దృష్టికి రావడం ఆలస్యం స్పందించడంలో ఆయన ముందుంటారు.రాజకీయ బదిలీల నేపథ్యంలో వెనుకబడిన మండలము పెద్దారవీడు కి ఇటువంటి అధికారికి సేవలు పొడిగించడం ఎంతో అవసరము అని ప్రజా ప్రతినిధులను మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడల దినోత్సవం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు 29):జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల లో మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ మాంత్రికుని జన్మదినాన్ని పురస్కరించుకుని డిప్యూటీ డిఈఓ చంద్రమౌళి , పాఠశాల హెచ్ ఎం వి. శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారీ జీవిత చరిత్ర గురించి వివరించడం జరిగింది. స్పోర్ట్స్ ఇజ్ ఫిట్నెస్, ఫిట్నెస్ ఇస్ లైఫ్, లైఫ్ ఈజ్ ప్రాపర్టీ , హెల్త్ ఈజ్ ఫస్ట్ ఎనీ వర్క్ ఈజ్ నెక్స్ట్ అని మన ఆరోగ్యమే మనకు సిరిసంపదలు కాబట్టి ప్రతి రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేస్తూ అలాంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పాఠశాల పీడి డోలా శ్యామలాదేవి వివరించారు. అనంతరం పాఠశాలలో ధ్యాన్చంద్ స్టేట్ జిమ్నాస్టిక్స్, చెస్ క్రీడపోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. అనంతరం రెయిన్ బో కలర్ అంబ్రిల్ల తో కలర్ ఫుల్ డ్రిల్ల్ నిర్వహించారు. ఎటువంటి గ్రౌండ్ లేక పోయినప్పటికీ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయిలో 13 విద్యార్దులు పార్టిసిపేట్ చేసి డి టీ నందు స్పోర్ట్స్ ఎక్సలెన్స అవార్డ్ నందు డిటి లో 7వ స్థానములో నిలవడం జరిగిందని ఈ సందర్భంగా పాఠశాల పీడి డోలా శ్యామలాదేవి ని పీడి ఉమ దేవి ని, విద్యార్థుల్ని డి వై డి ఈ ఓ ప్రత్యేకంగా అభినందించారు.

## తహసిల్దారు గా కె.శాంతి బాధ్యతల స్వీకరణ



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల,(ఆగస్టు 29): పెద్ద దోర్నాల మండల నూతన తహసిల్దారుగా కె.శాంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్ శాంతి గతంలో పొదిలిలో పనిచేస్తూ బదిలీలలో భాగంగా దోర్నాలకు వచ్చినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలములోని ప్రజలకు రెవిన్యూ శాఖపరమైన విషయాలలో ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి తోడ్పాటు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.






# నిరాదరణకు గురైన బాలబాలికలకు అండగా నిలవాలి

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు29): నిరాదరణకు గురైన బాలబాలికలకు అండగా  ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నోబెల్ బహుమతి గ్రహీత, బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి తెలిపారు.గురువారం ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో బాలల హక్కులపై బంగారు బాల్యం పేరుతో జిల్లా యంత్రాంగం నిర్వహించిన  ప్రత్యేక వర్క్ షాప్ లో నోబెల్ బహుమతి గ్రహీత, బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి,  జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్.పి ఎ.ఆర్ దామోదర్,  జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.  ఈ సందర్భంగా బాలల బంగారు భవిష్యత్ వైపు  ప్రకాశం జిల్లా 100 శాతం సాధన దిశగా అనే కాన్సెప్ట్ తో రూపొందించిన పోస్టర్ ను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు స్కూల్ కు వెళ్ళేలా చేయడం, వారికి తగిన గుర్తింపు ఇవ్వడం, వారి హక్కులను పరిరక్షించడం అందరి భాద్యతన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణతో పాటు బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నారనీ,అందులో భాగంగా పోలీసు శాఖలు తమవంతు కృషి చేస్తున్నాయన్నారు.బాల కార్మికుల నిర్మూలనలో భాగంగా  ఈ నెల 1 నుండి నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో గుర్తించి స్కూల్లో నిర్వహించబడిన బాల కార్మికులను ఈ  సందర్భంగా నోబుల్ గ్రహీత కైలాష్ సత్యార్థి, మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్  తమీమ్ అన్సారియా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ పిడి మాధురి, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం ఉప సంచాలకులు రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఐసిడిఎస్., వైద్య ఆరోగ్య శాఖల జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పాటుపడాలి

- ఎస్పీ దామోదర్



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 29):  సర్కిల్ ఇన్స్పెక్టర్ లు తమ సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామాల్లో నేరాల నియంత్రణకు పాటుపడాలి అని జిల్లా ఎస్పీ దామోదర్ స్పష్టం చేశారు. సాధారణ బదిలీలలో భాగంగా యర్రగొండపాలెం సిఐగా బదిలీ అయిన సిహెచ్ ప్రభాకర్ రావు,సర్కిల్ లో రిపోర్ట్ చేసుకున్న తదుపరి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ  ఏఆర్ దామోదర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మహిళలు,పిల్లలు భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు, నిర్వహించాల్సిన విధులు,బాధ్యతల పట్ల సిఐకు దిశా నిర్దేశం చేశారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)